# పచ్చ (మరకతం)

- జ్యోతిష్యరత్న డా॥వేణుగోపాల్ రావు వీరమనేని

పచ్చను మరకతం అని కూడా పిలుస్తారు. ఇది ముదురుపచ్చ, ఆకుపచ్చ, లేత పచ్చ, అరటి ఆకుపచ్చ, నెమలి వర్ణం, గాజుపచ్చ, గరికపచ్చ, పాలపిట్టపచ్చ, చిలుకపచ్చ, దిరిశనపువ్వు మొదలైన వర్ణములను కలిగి వుండును.

మరకతములలో చాలా రకాలున్నాయి. ఈ శ్లోకం ద్వారా తెలుస్తుంది.

శ్లో॥ స్మృతో జాత్యా మరకతో రౌహిణీయోను. రక్తకమ్ ! హరిన్మణిశ్చ సౌవర్ణం భుధరత్నాం శుక ధ్వజమ్॥

గరళాయ ర్యాయవశం గురుదం రుద్రసమ్మతమ్!

మరకతము, రౌహిణేయము, అను రక్తకము, హరిణ్మణి, సౌవర్ణము, బుదరత్నము, అంగుక ధ్వజము, గరళవాయువు. వాయువశము, గురుదము, రుద్రసమ్మతము.

మరికొందరి ప్రకారము మరకతములు ఈ క్రింది విధంగా వర్గీకరించవచ్చు. పచ్చ మరకతం, గరుడపచ్చ, హరిణమణి, బుదరత్న, స్వపర్ణ గరలాం, గురుణాంకితము, మరకతమణి, ఆత్మగర్భము, గరుడాశ్మము, గారుతాత్మము, తృణగ్రహి, మరకత మొదలైన పేర్లు వాడుకలో వున్నాయి.

వేదాలలో రెండు కథలు ఉన్నాయి. గరుడ పురాణం ప్రకారం "స్వర్పరాజైన వాసుకి అను సర్పం బకాసురుని చేదుకట్ట (పిత్తాశయం)ను సంగ్రహించి ఆకాశంనందు ఎగురుతున్న సమయంలో అది చూసిన వాసుకి శత్రువు గరుత్మంతుడు వాసుకితో యుద్ధం చేయును. ఆ సమయంలో వాసుకి నోటిలోకి పిత్తకోశం మలయసర్వత ప్రాంతంపై వదిలివేయును. ఆ పిత్తాశయ భాగాలు విడిపోయి పడిన ప్రదేశాలలో అంతయు ఆకుపచ్చగా ప్రకాశించును. అందులోని కొంత భాగాన్ని గరుత్మంతుడు మ్రింగును. దానితో గరుడు మూర్ఛపోవును. లేచిన వెంటనే బయటికి వదిలివేయును. అదా పడిన ప్రదేశంలో పుట్టిన పచ్చలను గరుడపచ్చలని అందురు. మరొక కథ ప్రకారం నలమహరాజుకు శనిగ్రహ పీడ విముక్తి కలిగిన తదుపరి విష్ణుమూర్తిని ప్రార్థించి శివలింగమును ప్రసాదించమని కోరగా విష్ణుమూర్తి మరకతలింగమును ఇవ్వడం జరిగింది. దానిని నలుడు ప్రతిష్టించాడు. అది ఇప్పటికి పూజలందుకొంటున్నది. ప్రస్తుతం అది పాండిచ్చేరి రాష్ట్రంలోని తరువళ్ళూరు అను పట్టణమున గలదు. మరకతం ఆయుర్వేదంలో సకల రోగనివారిణిగా వాడవచ్చు. మరకతాన్ని నేలవంకాయ రసంలో ఒకరోజు. కొండపిండి వేళ్ళ రసంలో ఒకరోజు నానపెట్టి తరువాత ఆరబెట్టి, పూతవేసి పుటం వేయగ భస్మం ఆగును. దీనిని ఆయుర్వేద మందుగ వాడుదురు. భౌతికపరంగ మరకతం (పచ్చ), గట్టితనం 7.3/4. గ్రావిటి 2.69 - 2.80, వక్రీభవ నం 1.57 - 1.58 మరియు 75000 వేవ్‌లెన్త్ ఉంటుంది.

రసాయన శాస్త్రం ప్రకారం ఇది బెరీలియం, సిలికేట్‌ల సమ్మేళనం, వేడికి మార్పుచెందని క్రోమియం ఆక్సైడ్ ఉన్నందున ఈ రత్నములకు పచ్చరంగు వచ్చింది.

జ్యోతిష్యం ప్రకారం పచ్చ బుధునికి సంబంధించినది, బుధుడు ఆకుపచ్చ వర్ణంవాడు, బుధుడు విజ్ఞానశక్తి అందించువాడు. మానసిక ప్రశాంతతనిచ్చువాడు. బుధుడు శరీరంలోని చాతి, నరాలు, చర్మం, మెదడు, నోరు మొదలైనవాటిపై ప్రభావం చూపుతాడు. బుధునికి ఇష్టం అయిన పచ్చను ధరించినట్లయితే ఆత్మ మనోజ్ఞానంను పెంపొందించును. మందబుద్ధిని, పిచ్చిని తగ్గించును. జాతకంలో లేదా గ్రహచారంలో బుదుడు బలహీనంగా ఉన్నట్లయితే మానసిక అశాంతి, నరాల బలహీనత, కుటుంబంలో, వ్యాపారంలో సమస్యలు రావచ్చు. వీటన్నింటి నుండి విముక్తి పొందడానికి పచ్చను ధరించవలెను. పచ్చను ధరించ వలసినవారు, మిథున, కన్యారాశులకు బుధుడు అధిపతి అయినందున ఈ రాశులలో జన్మించినవారు ధరించవచ్చు. అశ్లేష, జ్యేష్ట, రేవతి నక్షత్రములకు బుధుడు అధిపతి గావున ఈ నక్షత్ర జాతకులు పచ్చను ధరించవచ్చు. మేషలగ్నం, కర్కాటకలగ్నములకు బుధుడు మంచి చేయునందున ఈ లగ్న జాతకులు పచ్చ ధరించకపోవడం మంచిది. మిథున, కన్యా లగ్నజాతకులకు పచ్చ ఎల్లప్పుడు ధరించడం చాలా మంచిది. మిగతా లగ్నజాతకులు నక్షత్రాల ఆధారంగా ధరించవచ్చు. ఏది ఏమైనప్పటికి జాతకరీత్యా బుధ మహాదశ జరుగుతున్నప్పుడు పచ్చ ధరింపవచ్చు.

సంఖ్యా, జ్యోతిష్యశాస్త్రాలను మేళవించి చూసినట్లయితే ఏ నక్షత్రం, ఏ రాశి, ఏ లగ్నం అయినప్పటికి 3,12,30,9,18,27 తేదీలలో జన్మించినవారు పచ్చను ధరించడం మంచిది కాకపోవచ్చు. ఆరుద్ర నక్షత్రం 7,8 తేదీలలో జన్మించినవారు. పునర్వసు నక్షత్రం 2,4,5,6,7,8 తేదీలలో జన్మించినవారు. ఆశ్లేష నక్షత్రం 4,5,6,8

తేదీలలో జన్మించిన వారు, హస్త నక్షత్రం 1,4,5,6,7,8 తేదీలలో జన్మించినవారు, జ్యేష్ఠ నక్షత్రం 2,4,5,6,7,8 తేదీలలో జన్మించినవారు. రేవతి నక్షత్రం 2,4,5,6,7,8 తేదీలలో జన్మించినవారు పచ్చధరించినచో మంచి జరుగును.

పచ్చను కొనేటప్పుడు జాగ్రత్తగా పరిశీలించి కొనవలెను. పచ్చను తెల్లని వస్త్రంపై పెట్టినట్లయితే వస్త్రంపచ్చగ ప్రకాశిస్తున్నట్లుగా కనిపించును. పచ్చను ఎండలో సూర్యకిరణాలకు ఎదురుగా ఉంచినట్లయితే దాని పచ్చని కాంతి నలుమూలలా ప్రసరించును. పచ్చపై సున్నపు పొరవేసినను పచ్చపొరలో నుండి కూడా ప్రకాశించును. పచ్చను జీడిగింజలోని జీడి తీసి పూసి, ఆరపెట్టి కడిగిన తదుపరి కూడా పచ్చరంగులో ప్రకాశించును.

పచ్చలో మూడు రకాల దోషాలుంటాయి. అవి పుప్పి దోషం (చిన్న చిన్న గుంటలు), గార దోషం (కాంతిహీనమైన పొర), కర్కదోషం (తెల్లని తెట్టలాంటిది) ఇలాంటి దోషాలున్న పచ్చలు ధరించినట్లయితే కుటుంబంలో తగాదాలు, సుఖం లేకపోవడం, వ్యాపారంలో నష్టం, మానసికంగా వత్తిడి పెరగడం లాంటివి జరుగునుజ

కనకపుష్యరాగం, ముత్యం పగడంలతో కలసి పచ్చ ధరించకపోవడం మంచిది. (నవరత్నాల ఉంగరం అయితే మంచిదీ).

పచ్చను ధరించువారు తమకు తారాబలం చంద్రబలం కలిగిన శుభ తిథులయందు, బుధవారంనాడు ఉంగరంలో పొదిగి, బుధవారం రోజుననే చిటికెనవ్రేలుకు లేక ఉంగరపు వ్రేలుకు ధరింపవచ్చును. పూజసమయం బుధవారం బుధహోర (ఉదయం 6 నుండి 7 లేదా మధ్యాహ్నం 1 నుండి 2 గంటల వరకు)

పూజకు కావలసిన సామాగ్రి, ఒక ప్లేటు కలశం, పెసలు, గంధం, కుంకుమ, ఐదు తమలపాకులు, టెంకాయ, ఆకుపచ్చ వస్త్రం, పూలదండ, పాలు, పంచదార, మిశ్రి, రోజ్‌వాట్, తీపిపదార్థం ప్రసాదం కొరకు.

విధానం : ప్లేటు తీసుకొని అందులో పెసలు పోసి దానిపై కలశం ఉంచి, కలశంనకు గంధం, కుంకుమతో అలంకరించవలెను. కలశంలో పాలు, పంచదార, మిశ్రి, ఇలాచి, రోజ్‌వాటర్ పోయవలెను. ఉంగరాన్ని అందులో ఉంచవలెను. కలశంపై ఐదు తమలపాకులు ఉంచి వాటిపై కొబ్బరికాయను అమర్చాలి. కొబ్బరికాయకు కుంకుమ, గంధం పెట్టి, కలశం ముందు ఆకుపచ్చ వస్త్రం, పూలదండను ఉంచి 324 సార్లు (3 క్ష్మీ108) మంత్రం జపించి పూజను చేయవలెను. తీపిపదార్థాన్ని ప్రసాదంగా పంచి, ఉంగరంను ధరించవలెను. తదుపరి పచ్చ పెసలు (నానపెట్టినవి) దానం చేయవలయును.

లక్ష్మీ మంత్రం : "మహదేవచ్చ విద్మహే
విష్ణు పత్నేచ్చ ధీమహీ
తోన్నో లక్ష్మి ప్రచోదయాత్"